# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 22-08-2025 పేజీలు : 8




# గురుకుల హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, (ప్రజా జ్యోతి ): గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

వివరాలు 5లో...




బాల బాలికల సంరక్షణ

# సామాజిక బాధ్యత

- మానవ అక్రమ రవాణా పైన అవగాహన అవసరం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) : బాలల రక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

మిగతా 4లో...



## రంగశాయిపేట ప్రజలకు అందుబాటులో

# ఆరోగ్య సేవలు..

- రంగశాయిపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శంకుస్థాపన
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ

వరంగల్ సిటీ, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట లో గల మహిళా స్వశక్తి భవన్ ఆవరణలో బల్దియా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 1 కోటి 42 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే ఇక్కడ ఉన్నటువంటి హాస్పిటల్ కు సొంత భవనం లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న దానిని కార్పొరేటర్ మా దృష్టికి తీసుకు రాగానే సొంత భవన నిర్మాణం కోసం ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు చేశామని అన్నారు. అంతేకాకుండా ఈ రంగసాయిపేటలో పురాతనమైన శ్రీ రంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారిచే చర్చించి నిధులను మంజూరు చేసి దేవాలయాన్ని పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. గౌడ కులస్తులకు సంబంధించిన ఎల్లమ్మ దేవాలయానికి, గ్రామానికి సంబంధించిన పోచమ్మ దేవాలయానికి కూడా దేవాదాయ శాఖ నుండి నిధులను మంజూరు చేస్తానని కొండా సురేఖ హామీ ఇచ్చినారు. డివిజన్లోని మిగతా అభివృద్ధి విషయంలో అవసరమైన నిధులను కూడా కేటాయిస్తామని అన్నారు.

మిగతా 7లో...

## బిజెపి పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా

### చౌదర్పల్లి సతీష్

**లింగాల ఘణపురం, ఆగస్టు,21 (ప్రజాజ్యోతి):**-మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన చౌదర్పల్లి సతీష్ ను బిజెపి పార్టీ జనగామ జిల్లా కార్యదర్శిగా నియమించారు. జనగామ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు,జిల్లా సీనియర్ నాయకులకు,రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నవభారత్ సాక్షరత కార్యక్రమం

### ఉల్లాస్ పై వి వో ఏ లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమము






**రాయపర్తి ఆగస్టు 21 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జడ్పీహెచ్ఎస్ రాయపర్తి ఉన్నత పాఠశాలలో సాక్షరతా భారతి ఆధ్వర్యంలో వి వో ఏ లకు గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ గ్రామాల వివోఏలు అదేవిధంగాఏపిఎం ఐకెపి , స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి , రాయపర్తి మండల ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సనలు గా అశోకు మరియు సౌజన్య వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా వివో ఏ లకు, ఉపాధ్యాయులకు మాడ్యూల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎం ర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఏర్పాటు చెయ్యాలి

### పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల పై నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలి

### -అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా నిర్వహించాలి

### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించాల్సిన వినాయక చవితి పై భక్తులు తమ యొక్క పూజలను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని మరియు వినాయకుల మండపాలపై నిర్వాహకులు పలు సూచనలు చేస్తూ జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ లో వినాయక మండప వివరాలను నమోదు చేసుకోవాలని అదే విధంగా భద్రత దృష్ట్యా మండపాలపై అన్ని అనుమతులు తీసుకోవాలని విద్యుత్ శాఖ అనుమతి పొందాలని మండపాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడకుండా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని అదే కాకుండా వినాయక మండపాలపై తగు జాగ్రత్తలు నిర్వాహకులు తీసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుల పై ఉంటుందని మండప బాధ్యతలు కలిగిన వ్యక్తి ఫోన్ నెంబరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని శోభయాత్రలో డీ జే లు ఏర్పాటు చేయకూడదని విద్యాసంస్థలు హాస్పటల్, మందిరాలు వృద్ధులకు పిల్లలకు ఇబ్బంది కలిగించకుండా బాధ్యత ఉంటుందని రాత్రి పది గంటల వరకే స్పీకర్లు వినియోగించుకోవాలని పలు సూచనలు సూచించారు.

## నూతన ఆధార్ సాఫ్ట్వేర్ పై శిక్షణ కార్యక్రమం

### - ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్- త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు

### - కొత్త సాఫ్ట్వేర్ తో ఆధార్ సేవలు మరింత సులభతరం




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్రాల నిర్వాహకులతో ఆధార్ ఆదేశాలమేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పై ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్,చిరునామా నమోదు, పేరులో సవరింపులు,పుట్టిన తేదీలో సవరింపులు,కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ఆధార్ హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్ ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చారు. 18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి అనాధ పిల్లలకు, ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ఆధార్ సెంటర్ నిర్వాహకులు వారి వారి సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. దరఖాస్తుదారుని నుండి అదనపు రుసుము వసూలు చేసిన, ఎటువంటి పొరపాటు చేసిన,తప్పుడు పత్రాలు అప్లోడ్ చేసిన,అప్లికేషన్ ఫారం తప్పుగా నింపిన దానికి సంబంధించి వివిధ రకాల పెనాల్టీ అమౌంట్ ప్రకారం రూ. 1000 రూపాయల నుండి రూ. 50 వేల వరకు ఫైన్ విధించబడునని తెలిపారు అలాగే తప్పును బట్టి ఒక నెల నుండి సంవత్సరం వరకు ఆధార్ సెంటర్ ను డిసేబుల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధార్ హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్,మీసేవ జిల్లా మేనేజర్ విజయ్,టిజి ఆన్లైన్ మేనేజర్ రాకేష్,ఆధార్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తిలో సీఐటీయూ మండల మహాసభ

### - నూతన కమిటీ ఎన్నిక




**హసన్పర్తి, ఆగస్టు-21(ప్రజాజ్యోతి):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ హసన్పర్తి మండల రెండో మహాసభ గురువారం మండల కేంద్రంలోని విజయ గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు సీఐటీయూ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బరుపట్ల మహేష్, కార్యదర్శి టి. ఉప్పలయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందెల బిక్షపతి, లింగాల ప్రియాంక, పుట్టరాజు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య మాట్లాడుతూ... గ్రేటర్ వరంగల్ హనుమకొండ కార్పొరేషన్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు ఒక్క పూట పనిని డిమాండ్ చేస్తున్నారని, రాష్ట్రంలోని అనేక కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఇది అమలులో ఉండగా వరంగల్లో మాత్రం ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. నాలుగుసార్లు తంబు వేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమయం వృథా అవుతోందని ఆయన విమర్శించారు. ఒక్క పూట పనిని అమలు చేసేంతవరకు తాత్కాలికంగా కనీసం రెండుసార్లు మాత్రమే తంబు వేయేలా చూడాలని మహాసభ తీర్మానించింది. హార్టికల్చర్, వాటర్ సప్లై, మలేరియా విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన వేతనాలు వెంటనే అమలు చేయాలని, అలాగే హెవీ వెహికల్ డ్రైవర్లకు రూ. 20,500 పెరిగిన వేతనాలను ఏరియర్స్తో కలిపి చెల్లించాలని మహాసభ డిమాండ్ చేసింది. **నూతన కమిటీ ఎన్నికః**తరువాత మూడు సంవత్సరాల కాలానికి కొత్త మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సందెల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జి. పాపయ్య, లింగాల ప్రియాంక, జన్ను రజిత, గౌరవాధ్యక్షులుగా పుట్టరాజు, కార్యదర్శిగా బొంకూరి నాగరాజు, సహాయక కార్యదర్శులుగా గాదె కుమార్, మేకల కిషోర్, సంఘాల సందీప్, కోశాధికారిగా సంఘాల ప్రణయ్, గౌరవ సలహాదారులుగా రేణికుంట్ల కొమురయ్య, కూర సుజాత ఎంపికయ్యారు. మరో 15 మందితో కలిపి మొత్తం 29 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

# పల్లెలు మురిసేలా ...పనుల జాతర

## పనుల జాతర కార్యక్రమానికి హాజరు కానున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల మండలం సొసైటీ చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్

**గార్ల, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** గార్ల మండలం మహబూబాబాద్ జిల్లా,ఇల్లందు నియోజకవర్గం లో నేటి నుంచి పనుల జాతర కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం గార్ల మండలం లోని చిన్న బంజారా గ్రామంలో అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణం కొరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీద గా శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పల్లెల్లో 'పనుల జాతర' కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేస్తోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించటానికి 'పనుల జాతర–2025' కార్యక్రమానికి శు క్రవారం శ్రీకారం చుట్టనుంది.కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తుంది. కొత్త పనులకు భూమిపూజ చేయనుంది. వీటినీ ఇల్లందు నియోజకవర్గంలో ప్రారంభించి 2026 మార్చి నాటికి పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించింది.మెరుగుపడనున్న పాలనకొన్నాళ్లుగా పల్లెపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా తయారైంది. సర్కా రు తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు.. వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తారు. గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయి. ఉపాధి హామీ కూలీలు, స్వయం ఉపాధి పొందేవారికి ఈకార్యక్రమం ఉపయుక్తంగా ఉండనుంది. 2024–25లో ఎక్కువ 'ఉపాధి' పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు, గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన పంచాయతీ సిబ్బంది,భూగర్భజలాలు,చెట్ల పెంపకంలో భాగస్వాములవుతున్న





వారిని అధికారులు,సిబ్బంది, భూగర్భజలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములవుతున్నవారినిఅధికారులుసన్మానించనున్నారు.శంక ుస్థాపనలు,ప్రారంభోత్సవాలుఅవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు శంకుస్థాపన చేస్తారు. ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.'ఇందిరా మహిళాశక్తి– ఉపాధి భరోసా' కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు, పశువులు, గొర్రెల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్లతోటల పెంపకం వంటి పనుల మంజూరు పత్రాలు అందజేస్తారు.'ఫల వనం.. వనమహోత్సం' కింద ఈత, తాటి, పండ్లతోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంగెం మండల నూతన కమిటీ ఎన్నిక

## -అధ్యక్షుడిగా కౌడగాని శంకర్ రావు ప్రధానకార్యదర్శిగా మాదినేని కోటి

**సంగెం,ఆగస్టు21(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక పెండ్లి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడగాని రాజవీరు ఆధ్వర్యంలో సంగెం మండల ఉద్యమకారుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.అధ్యక్షుడిగాకౌడగానిశంకర్రావు(వంజరప ల్లి),ప్రధానకార్యదర్శిగామాదినేనికోటి(నార్లవాయి),ఉపాధ్యక్షులుగా ఎం.డి.మహబూబ్ పాషా,వచ్చిమట్ల రమేష్,పోషాల సతీష్,కార్యదర్శిగాఅనుములచంద్రమౌళి,బానోత్ దేవాసింగ్,తోట లక్ష్మీనారాయణ,సహాయ కార్యదర్శి గుండేటి కోర్నేలు,పోశాల ప్రభాకర్,భోగిరవి,కోశాధికారిగామామిడాలబాబు,ఎం.డి..శంషు



ద్దీన్,ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండిమైనుద్దీన్ నాగపురి శ్రీనివాస్ పెండ్లి సంజీవ మండలంలోని గ్రామాల ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట పనులు అందంగా తీర్చిదిద్దాలి

## -అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ కుంట పనులను అందంగా తీర్చిదిద్దాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఉద్యాన శాఖ అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తూ మొరం నింపి అందంగా తీర్చిదిద్దాలన్నారు. వంపు ప్రాంతాలను మరసతో సరి చేయించాలని, విద్యుత్తు వైర్లు సరిచేసి లైట్స్ అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్ పార్క్ లో మట్టి అంటకుండా ఆట వస్తువులు చుట్టు ఇసుకను నింపాలని సూచించారు. పార్క్ ఆవరణలో చెత్త చెదారం ఉండరాదని



అవసరమైన చోట డస్ట్ బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కు నిర్వహణ ఎల్లవేళలా చేపడుతూ పరిశు భ్రంగా ఉంచాలన్నారు. అందమైన పూల మొక్కల కొరకు అడుగులో తో మట్టిని తీయించి ఎర్ర మట్టిని పోయాలని సూచించారు. నీటిలో పేర్కొన్న నాచును తొలగించేందుకు మత్స్యశాఖ అధికారి సహకారం తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

## బానోతు సారంగపాణి.



**నల్లబెల్లి ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందపూర్ లైన్ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ బానోతు జంపయ్య. సమ్ములు, నాయుడు ల తండ్రి బానోతు మాన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబం సభ్యులను పరామర్శించి వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, క్లస్టర్ ఇంచార్జి మామిళ్ళ మోహన్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ సపావట్ దేవు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పి. మోతిలాల్, మాజీ సర్పంచ్ ఊరటి అమరేందర్, మాజీ ఉప సర్పంచ్ లావుడ్య రమేష్, మాజీ పాక్స్ డైరెక్టర్ పాల్యా సారయ్య, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# మండలంలో ఉల్లాస్ ప్రోగ్రామును విజయవంతం చేయాలి

## ఎంపీడీవో పసరగొండ రవి




**నల్లబెల్లి, ఆగస్టు 21( ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం నవభారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఉల్లాస్ వయోజన విద్యా శిక్షణ నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో జరిగింది మండలంలోని 29 గ్రామ పంచాయతీల ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల వివోఏలకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు మండల విద్యాధికారి అనురాధ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీవో పి.రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడంలో ఉపాధ్యాయులు, వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్, హెడ్ మిస్ట్రెస్ అంబి వసంత, ఉల్లాస్ ఆర్పీలు ఉడుత రాజేందర్. సిహెచ్ స్వరాజ్యం. సీసీఏలు. ఎంఆర్సి సిబ్బంది రాజేశ్వరి. విజయ్ కుమార్.ఆనందం. సిఆర్పీలు రవి.రాంబాబు. వెంకటయ్య పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని సొసైటీకి ట్యాగ్ చేయడం జరిగింది

## తహసిల్దార్ ముప్పు కృష్ణ.



**నల్లబెల్లి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి రైతు వేదికలో గురువారం నానో యూరియా వాడకం, యూరియా సరఫరా పై మండల వ్యవసాయ అధికారి రజిత బన్న అధ్యక్షతన సమావేశం జరిగింది ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు తగు మోతాదులో యూరియా వాడాలని సూచించారు రైతుల అభిప్రాయాలు, సలహాలు సేకరించారు అనంతరం తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని సొసైటీలకు ట్యాగ్ చేసినట్లు తెలిపారు గ్రామాల వారీగా రైతులు సొసైటీకి వచ్చి యూరియా తీసుకోవాలని సూచించారు రైతులు యూరియా కోసం వచ్చే ముందు పంటల ఆరోగ్య దీపిక కార్డ్స్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై వి గోవర్ధన్. ఏఈఓలు, శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

# బిట్స్ కాలేజ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు




**నర్సంపేట/ప్రజాజ్యోతిః**

నర్సంపేట మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారంరోజున ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కఠిన శ్రమ, అంకితభావం మరియు దృఢ సంకల్పం ద్వారా అతికూల పరిస్థితుల్లో కూడా ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలో విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. మంచి విద్యను అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడమే బిట్స్ కాలేజీ యొక్క ఏకైక లక్ష్యం అని తెలిపారు. తల్లిదండ్రులు తమ వంతుగా విద్యార్థుల యొక్క బాగోగులను తెలుసుకోవడానికి తమకు కేటాయించిన కౌన్సిలర్లతో, విభాగాధిపతులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకోవాలని అన్నారు. తమ పిల్లల గురించి ఎలాంటి సందేహాలు ఉన్న కౌన్సిలర్లతోమాట్లాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ ఏ. డాక్టర్ వనజ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలాజీ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ జి రాజేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ విద్యార్థులను మంచి నిపుణులుగా తీర్చిదిద్దడానికి కళాశాల అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు వివిధ నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అంతేకాకుండా కాలేజీలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ హరిహరన్ మాట్లాడుతూ తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు తమ కలలను సాకారం చేసుకోవడానికి బిట్స్ కళాశాల ఎంతోగానో సహకారం చేస్తుందని తెలిపారు. బిట్స్ కళాశాల యొక్క అకాడమిక్ క్యాలెండర్ నియమ నిబంధనల గురించి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. దాదాపుగా 1000 మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఇంచార్జ్ పర్వేజ్ మాట్లాడుతూ టాస్క్, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ను విద్యార్థులందరూ వినియోగించుకుని ఉద్యోగం పొందుటకు కృషి చేస్తున్నామని అన్నారు. తమ కళాశాలలో చేరిన విద్యార్థులు తప్పకుండా క్యాంపస్ ప్లేస్మెంట్లు ఉద్యోగాలు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి నారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ జి శ్రీనివాస్ హెచ్ %డ% ఎస్ విభాగాధిపతి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ చైతన్య, అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామ్ బ్రాంచ్ ఎస్ రంజిత్, కోఆర్డినేటర్స్ జే.వంశీరాజ్, ఎస్. రామకృష్ణ, డి. శ్రీలత వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత

**-మానవ అక్రమ రవాణా పైన అవగాహన అవసరం**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :**

బాలల రక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బాల బాలికల రక్షణ, మానవ అక్రమ రవాణా అనే అంశాల పైన ప్రజ్వల ఎన్జీవో, ఏకశీల బిఆర్ కాలేజ్ లో జిల్లా రిసోర్స్ పర్సన్ కి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యంగా అందరూ పరిగనించాలన్నారు. చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే, శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవడం కూడా అత్యంత ప్రాధన్యమన్నారు. పిల్లలకు విద్య, వైద్యం ఆహారం ఆశ్రయం పొందే హక్కు ఉందని వారు హింస, దోపిడీ, అక్రమ రవాణాకు గురి కాకుండా చూసుకోవలిసిన బాధ్యత ఉందన్నారు. బాలల రక్షణకు అధికారుల కృషితో పాటు సమాజం నుండి కూడా సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా బాల బాలికల సంరక్షణ కోసం ఉన్న చట్టాలు, విధానాలను, రక్షణ సేవలను, హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు. బాలల రక్షణ విద్యార్థి దశలో క్లిష్టమైనదని, బాల బాలికలు 12 సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారని, అందుకని పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు వారి సంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలన్నారు. బాలబాలికలు సామాజిక భద్రతా ప్రయోజనాలను అనుభవించాలని, ఆరోగ్యంగా పెరగడానికి, అభివృద్ధి చెందడానికి మన వంతుగా బాధ్యత వహించాలన్నారు. అన్ని రకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుంచి బాలలకు రక్షణ కల్పించాలని, ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురికాకుండ చూసుకోవలిసినవసరం ఉందన్నారు. ఈ అవగాహన సదస్సు లో అభ్యసించిన అంశాలను కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. మానవ అక్రమ రవాణ ఏ విధంగా జరుగుతుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అసాంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి బారిన పడకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలి, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ఏం చేయాలో తదితర మానవ అక్రమ రవాణా నిరోధ అంశాల పైన ప్రతీ పాఠశాల, కళాశాలలో అలాగే వివిధ సామజిక కార్యక్రమాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జి సి డి ఓ గౌసియా బేగం, సెంటర్ ఇంచార్జ్ మల్లిఖార్జున్, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిదులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో కార్డెన్ సర్చ్

**డీఎస్పీ సూర్యనారాయణ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)ః**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల%శీ%లోని సూరారం గ్రామంలో డీఎస్పీ సూర్య నారాయణ, సీఐ వెంకటేశ్వర్లు తో కలిసి మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేసి డీఎస్పీ మాట్లాడుతూ నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గంజాయి, గుట్కా లను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ ఎలక్షన్ ల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. పది లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం జరిగిందని డి.ఎస్.పి అన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ పూర్ ఎస్సై పలిమెల ఎస్సై కాలేశ్వరం ఎస్సై మరియు స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**



**టేకుమట్లఆగస్టు 21 ప్రజాజ్యోతి న్యూస్ ః**టేకుమట్ల మండలకేంద్రంలో ని యూనియన్ బ్యాంకు రైతులకు సకాలంలో రుణాలు అందించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. నిరుపేద రైతులకు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుని కొత్త రుణాలను ఇవ్వాలి కానీ క్రాప్ లోన్ ఉన్న రైతులందరూ గత సంవత్సరం తీసుకున్న అప్పు వడ్డీ కలిపి కడితేనే మళ్లీ రుణాలు ఇస్తామంటు రైతులను ఇబ్బంది పెడుతున్న మేనేజర్ వైఖరి మార్చుకొని రైతులు పెట్టుబడి సీజన్ లో ఎంతో ఉపయోగపడే క్రాప్ లోన్ వడ్డీ కట్టించుకుని కొంత పెంచి రుణం ఇవ్వాలి కానీ అసలు వడ్డీ కడితేనే రుణం ఇస్తామనడం బాధాకరమైన విషయం రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెడితే పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అనేక మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు. వడ్డీ కట్టిన రైతులందరికి క్రాప్ లోన్ రెన్యువల్ చేసి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉన్నాం కొత్త రుణాలు ఎకరానికి 50,000 చొప్పున ఇవ్వాలనిరైతులను ప్రైవేటు అప్పుల బాధ నుండి కాపాడాలని అన్నారు. వడ్డీ అసలు కడితే రుణం ఇస్తామని బ్యాంక్ మేనేజర్ అనడం వల్ల మధ్య దళారి వ్యవస్థను రైతులు అనుసరించి వారి ద్వారా రెన్యువల్ చేసుకునే పరిస్థితి వచ్చినది మధ్య దళారులు రైతుల దగ్గర కట్టిన డబ్బులకు అధిక వడ్డీ వసూలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. దీనికి ప్రధానంగా బ్యాంకు మేనేజర్ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రోత్సహించిన వారు అవుతున్నారు తక్షణమే వడ్డీ కట్టిన రైతులందరికీ రెన్యువల్ చేసి సకాలంలో రుణాలు అందించాలని కొత్త రుణాలు ఇవ్వాలని లేకపోతే రైతులతో ఆందోళన చేస్తామని తెలియజేస్తూ ఉన్నాం వారి వెంట పార్టీ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులతో పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులు

## పాఠశాలల్లోని బాత్రూములు కూడా విద్యార్థులతోనే శుభ్రం చూపిస్తున్నారూ

## వందల కొద్ది తేళ్లు పాములు పాఠశాలలో తిరుగుతున్నాయి

## సంబంధిత అధికారులు ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదు

## విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు





**ఎల్కతుర్తి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలంలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో తేదీ 20/8/2025 రోజున జరిగిన విషయం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,వారి భవిష్యత్తుకు బాట వేయాల్సిన ఉపాధ్యాయులు గడ్డి తొలగించే పనులు చేయించారు. విద్యార్థులను పాములు తేలు కుడితే ఎవరి బాధ్యత ఎల్కతుర్తి లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో చెత్తను తొలగించి, పక్కన వేసే ఫోటోలను పలువురు తల్లిదండ్రులు తమ ఫోన్లలో తీశారు. పాఠశాలలను శుభ్రంగా ఉంచడానికి నలుగురు ఆయాలను (స్కావెంజర్లు) ప్రభుత్వం నియమించిందని,వారితో కాకుండా విద్యార్థులతో పనులు చేయించడం ఏమిటని విద్యార్థులకు పాములు తేలు కుడితే ఏమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలల్లోని బాత్రూములు కూడా విద్యార్థులతోనే శుభ్రం చూపిస్తున్నారని తెలియజేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య మంచి భోజనం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుంది కానీ విద్యార్థులకు మాత్రం ప్రభుత్వం చెప్పినట్టుగా ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని తల్లిదండ్రులు ఆవేదనను తెలియజేస్తున్నారు.పాఠశాల ప్రాంగణంలో వందల సంఖ్యలో విషపూరితమైన పాములు తేళ్లు సంచరిస్తూ ఉంటే విద్యార్థులతో గడ్డి తొలగించే పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు విషయమై ప్రిన్సిపాల్ హేమలత ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు.విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించ కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలలో అన్ని పనులు విద్యార్థుల తోనే చేయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు విద్యార్థులకు మంచి విద్య నాణ్యమైన భోజనం అందించమని ప్రభుత్వం చెబుతూ ఉంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులతో పనులు చేయించడం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఆగస్టు 21, (ప్రజా జ్యోతి ):**
గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు. అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చింత సృజన్ కుమార్ నీ అమ్మకం

**దేవరుప్పుల ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**%దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ కుమార్ భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. చింత సృజన్ కుమార్ మాట్లాడుతూ.. వారి ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డికి పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయిలో కృషి చేస్తాను అన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షించేలా, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ సిద్ధాంతాలను విస్తరించేలా శ్రమిస్తాని తెలిపారు.అలాగే ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి దిశగా, జిల్లా స్థాయిలో బీజేపీ మరింత బలపడేలా తన కృషి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే గ్రామాలు, మండలాల వారీగా పర్యటనలు చేపట్టి ప్రజలతో మమేకం అవుతా అన్నారు.



# మానవత్వం చాటుకున్న రిటైర్డ్ ఏఎస్ఐ సంపత్ కుమార్

**ఎల్కతుర్తి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వం 3.3 కోట్ల రూపాయల వ్యయంతో సుందరీకరణ పనులు చేపట్టినా, సరైన దారి సూచిక బోర్డులు లేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తగా వచ్చే వారు గమ్యస్థానం గుర్తించడంలో ఇరుకులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గమనించిన రిటైర్డ్ ఏఎస్ఐ సంపత్ కుమార్ సమాజపట్ల తన మానవత్వ భావాన్ని చాటుకున్నారు. ఆటో డ్రైవర్లు, కొంతమంది ప్రజాప్రతినిధుల సహకారంతో అవసరమైన ప్రదేశాల్లో దారి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన చేసిన ఈ సేవ స్థానిక ప్రజల్లో ఆదర్శప్రాయమైంది. ప్రభుత్వమే చేయవలసిన పనిని వ్యక్తిగతంగా ముందుకు వచ్చి చేసిన సంపత్ కుమార్‌ను ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాంటి మానవత్వ సేవలు సమాజానికి మార్గదర్శకమని పలువురు పేర్కొన్నారు.




# కాంగ్రెస్ నాయకుల మొరం దందా

**-కాంట్రాక్టు పనులకు మొరం**

**-మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి**

**పరకాల,ఆగస్టు 21, (ప్రజా జ్యోతి ):**
నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల మొరం దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి విమర్శించారు. ఆయన మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి కేంద్రంలో సదరు కాంట్రాక్టర్ విచ్చలవిడిగా చెరువు నుండి మొరం తరలించి తన కాంట్రాక్ట్ పనులకు వినియోగించుకుంటున్నాడని దీనిపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కను సన్న లోనే ఈ పనులు జరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా ఎస్సారెస్పీ అధికారులకు సమాచారం అందించిన వారు స్పందించడం లేదని ఇంత మొరం దందా జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం వెనుక కాంగ్రెస్ నాయకుల హస్తము ఉందని అన్నారు. గ్రామంలో అడ్డు అదుపు లేకుండా కాంగ్రెస్ నాయకులు చెరువులను గుల్ల చేస్తున్నారని వారికి ఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తూ మొరం తవ్వడాన్ని గ్రామస్తులు సైతం అడ్డు చెప్పేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# గట్లనర్సింగాపూర్ లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాలు

**-జాతరకు పోటెత్తిన భక్తజనం**





**భీమదేవరపల్లి: ఆగస్టు (ప్రజా జ్యోతి):** హనుమకొడ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ శ్రీ లక్కాకులమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. లక్కాకులమ్మ గుట్టపై వెలిసిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కాకతీయుల కాలంలో అమ్మవారు వెలిశారని గ్రామస్తుల అభిప్రాయం. శ్రావణమాసంలో మూడు రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయి. గుట్టపైన అమ్మవారి ఆలయం పక్కనే ఉన్నటువంటి కోనేరులో స్నానమాచరించి వరమడిగి ముడుపులు చెల్లిస్తే సంతానం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. అదేవిధంగా కోనేటిలోని నీటిని తీసుకెళ్లి పంట పొలాలపై చల్లితే ఎలాంటి తెగుళ్ళు రావని పేర్కొన్నారు. ప్రకృతి రమణీయతతో పాటు కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా లక్కకులమ్మ ఆలయం ప్రసిద్ధి చెందిందన్నారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తులు పక్కనే ఉన్న ముస్లిం మత పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆలయానికి మౌలిక వసతులు మెరుగుపరిస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుదాస్, ఆలయ ధర్మకర్తలు మండల రవి ,రా పెల్లి రాజా వీరాచారి ,రాచర్ల శివ కుమార్, సట్ల శ్రీనివాస్, గడల రాజయ్య నీలకొండ వీర స్వామి, చల్లూరి రవీందర్, గుర్రం కొమురయ్య, మంద శ్రీధర్ , కోమటిపల్లి ప్రభాకర్ మంత్రి కుమారస్వామి, సంఘ సుధాకర్, సుధాకర్, బ్రాహ్మణ పెల్లి ప్రభాకర్, ఆకుల రంగయ్య ,గుర్రం కొమరయ్య, రాజయ్య, కనకయ్య, వీరస్వామి, , మధుకర్ , రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# 5-స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేసిన కెన్‌స్టార్

**- 5 ఏళ్ల వారంటీతో భారతదేశ మొట్టమొదటి శక్తి సామర్థ్యం గల ఎయిర్ కూలర్**

**- ప్రత్యేకమైన సాంకేతిక ఆవిష్కరణ, డిజైన్‌తో కూలింగ్‌ను పునర్నిర్వచించిన 'కెన్‌స్టార్ పవర్ ఆఫ్ 5'**




**వరంగల్ సిటీ, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):** దాదాపు మూడు దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ల లో ఒకటైన కెన్‌స్టార్, భారతదేశ మొట్టమొదటి 5 స్టార్ బి ఈ ఈ రేటెడ్ ఎనర్జీ ఎఫిషియంట్ ఎయిర్ కూలర్‌ల ప్రత్యేక శ్రేణిని ప్రారంభించినట్లు కంపెనీ ప్రతినిధులు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్త శ్రేణి కూలర్‌లు 5 ఏళ్ల వారంటీని అందిస్తూ సాటిలేని సుస్థిరత్వం, శక్తి సామర్థ్యం పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. రాజీలేని కూలింగ్ పనితీరును అందిస్తుంది, కొనుగోలుదారుల నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది. కెన్‌స్టార్‌లో, ఆవిష్కరణ అనేది కేవలం సాంకేతికత గురించి కాదు, జీవితాలను మెరుగుపరచడం, నమ్మకాన్ని పెంపొందించడం, కొనుగోలుదారులకు శాశ్వత విలువను సృష్టించడం గురించి. ఈ కొత్త శ్రేణి ఎయిర్ కూలర్లు అత్యాధునిక సాంకేతికతతో శక్తి సామర్థ్యాన్ని మిళితం చేస్తాయి. విద్యుత్ వ్యయాలను ఆదా చేస్తూ అత్యు త్తమ కూలింగ్ పనితీరును నిర్ధారిస్తాయి. పవర్ ఆఫ్ 5తో పాటు, కూలర్లు బి ఎల్ డి సి మ్యాక్స్ టెక్నాలజీ, శక్తి వంతమైన గాలి డెలివరీ కోసం క్వాడ్రా లో టెక్నాలజీ, మెరుగైన కూలింగ్, మన్నిక కోసం హైడ్రోడెన్స్ మెష్ హనీ కాంబో కూలింగ్ ప్యాడ్స్ మరియు బలమైన పనితీరు, ఎక్కువ జీవితకాలం కోసం హెవీ డ్యూటీ మరియు డబుల్ బాల్ బేరింగ్ మోటర్ తో అమర్చబడి ఉంటాయని అన్నారు. కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ, "కొత్తగా ప్రవేశపెట్టబడిన బి ఈ ఈ 5-స్టార్ రేటింగ్ కలిగిన కెన్‌స్టార్ కూలర్ల శ్రేణి సుస్థిరత్వం పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. ఇది మరింత పర్యా వరణ అనుకూల, శక్తి- సమర్థవంతమైన రేపటి కోసం భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. కెన్‌స్టార్‌లో, నిజమైన విజయం మనం సాధించే మైలురాళ్ల ద్వారా కాదు, మనం సేవ చేసేవారికి మనం అం దించే చిరునవ్వుల ద్వారా కొలవబడుతుందని మేం విశ్వసిస్తున్నాం. మేం రూపొందించే ప్రతి ఉపకరణం కచ్చితత్వం, నాణ్యత, రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే వాగ్దానంతో రూపొందించబడింది. అత్యుత్తమ సామ ర్థ్యం, రాజీలేని నాణ్యత, అసాధారణమైన మన్నిక మరియు మేము సేవ చేసే ప్రతి ఇంటికి విశ్వసనీయత వాగ్దానంతో పాటు సాటిలేని పనితీరును ఒకచోట చేర్చడానికి మా అంకితభావాన్ని పవర్ ఆఫ్ 5 సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. కెన్‌స్టార్ నేషనల్ సేల్స్ హెడ్ సంతోష్ భామ్రే మాట్లాడుతూ, "భారతదేశంలో మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం మా కస్టమర్ల విశ్వా సాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వారు మరింత సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకోడానికి వీలు కల్పిస్తుంది. 5 ఏళ్ల వారంటీతో పాటు ఈ గుర్తింపు అనేది సాంకేతిక ఆవిష్కరణలు, అత్యుత్తమ శక్తి సా మర్థ్యం, నాణ్యతపై రాజీపడకుండా పోటీ ధరలకు ఉత్పత్తులను అందించడంలో కెన్‌స్టార్ నిబద్ధతకు నిజమైన ఆమోదం" అని అన్నారు. గత 29 సంవత్సరాలుగా, కెన్‌స్టార్ నాణ్యత, ఆవిష్కరణ, విశ్వసనీయతను మిళితం చేసే ఉత్పత్తులను అంది స్తూ, వినియోగదారుల జీవితాల్లో ఆనందాన్ని తీసుకువస్తోంది. ఈ తాజా ఆవిష్కరణతో, భారతీయ కుటుం బాల మారుతున్న అవసరాలను తీర్చడమే కాకుండా వాటిని అధిగమించే ఉపకరణాలను రూపొందించ డంలో బ్రాండ్ తన నిబద్ధతను కొనసాగిస్తోంది. నమ్మకం, నాణ్యత, సుస్థిరత్వంపై నిర్మించిన వారసత్వంతో, కెన్‌స్టార్ తాజా ఆవిష్కరణ గృహోపకరణాల రం గంలో తన నాయకత్వాన్ని పునరుద్ఘాటిస్తుంది. భారతదేశం అంతటా ఇళ్లలోకి ఆనందం, సౌకర్యం, సామర్థ్యా న్ని తీసుకురావడానికి బ్రాండ్ ప్రయాణంలో పవర్ ఆఫ్ 5 ఎయిర్ కూలర్‌ల ప్రారంభం మరొక మైలురాయి. విభిన్న కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన విస్తృతమైన కూలర్ శ్రేణి శైలి, కార్యాచరణ, ఆవిష్కరణలను మిళితం చేసి, శీతలీకరణ పరిష్కారాలలో కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేస్తుంది.

# ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి

**సబ్ సెంటర్ ను సందర్శించిన డీఎంహెచ్ ఓ డా.అప్పయ్య.**

**పరకాల,ఆగస్టు 21, (ప్రజా జ్యోతి ):**నడికూడ మండలం కటత్మకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య గురువారం సదర్శించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సబ్ సెంటర్ కు పలు సూచనలు చేశారు. సబ్ సెంటర్ లో వైద్య సిబ్బందికి డిప్యూటీషన్ వేసి యుద్ధ ప్రతిపాదికన ఫీవర్ సర్వే చేసి ట్రేట్మెంట్ అందించాలని, డ్రై డే ఫ్రైడే నిర్వహించాలని వైద్యధికారిణి, సూపర్వైజర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపకేంద్రం కాంట్రాక్టర్ దేవేందర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ రాజకుమార్ , ఏ ఎన్ ఎం కరుణ, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పర్పెచువల్ ఫ్యూచర్స్ లాంచ్ చేసిన జియోటస్

**- జీరో ట్రాన్సాక్షన్ ఛార్జెజ్ ఆఫర్**

**-కేవలం రూ.100 తోనే క్రిప్టో ఫ్యూచర్స్ ట్రేడింగ్**

**వరంగల్ సిటీ, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):** దేశంలోని ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజ్ జియోటస్ కొత్తగా ట్రేడర్ల కోసం పర్పెచువల్ ఫ్యూచర్స్ తన ప్లాట్ ఫారంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ సేవలు తమ 12 లక్షల మంది ఇన్వెస్టర్లకు అందుబాటులోకి వస్తాయని కంపెనీ చెప్పింది. భారతీయ క్రిప్టో ఇన్వెస్టర్ల పెట్టుబడి అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఉత్పత్తులను తీసుకురావటాని కంపెనీ ప్రయత్నిస్తోంది. కొత్తగా ఫ్యూచర్స్ ప్రవేశపెడుతున్న క్రమంలో ప్రారంభ ఆఫర్ కింద సెప్టెంబర్ 30, 2025 వరకు ట్రాన్సాక్షన్లు ఉచితంగా ఎలాంటి ఛార్జీలు లేకుండా అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఇన్వెస్టర్ల ఎక్స్ పీరియన్స్ పెంచేందుకు జియోటస్ కొత్తగా పర్పెచువల్ ఫ్యూచర్స్ అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని ద్వారా ఇన్వెస్టర్లు తమకు నచ్చిన క్రిప్టో కాయిన్స్ రియల్ టైంలో ట్రేడింగ్ చేసేందుకు అవకాశం కల్పించబడుతోంది. కేవలం రూ.100 కనీస పెట్టుబడి నుంచి దీనిని ప్రారంభించవచ్చని కంపెనీ వెల్లడించింది. లైవ్ మార్కెట్ అప్ డేట్స్, సురక్షితమైన బ్యాకెండ్ ఇన్ ఫ్రాతో వీటిని జియోటస్ లాంచ్ చేస్తోంది. ఇది పెట్టుబడిదారులు కొత్త ఉత్పత్తులను అధిక నమ్మకంతో ట్రేడింగ్ చేసేందుకు వీలు కల్పించనుంది. వాస్తవానికి క్రిప్టో పర్పెచువల్ ఫ్యూచర్స్ అనేది ఒక కొత్త తరం ఇన్వెస్ట్మెంట్ ఉత్పత్తి. సాధారణంగా ఉండే ఫ్యూచర్స్ మాదిరిగా వీటికి ఎలాంటి ఎక్స్పైయిరీ డేట్ ఉండదు. ట్రేడర్లు తమకు కావాల్సినంత కాలం వాటిని హోల్డ్ చేసుకోవచ్చు. పైగా దీని వల్ల ప్రతిసారి గడువు సమయానికి వాటిని పొడిగించుకునే ఇబ్బంది కూడా ఉండదు. ప్రస్తుతం దేశంలో క్రిప్టో పెట్టుబడిదారుల సంఖ్య రోజురోజుకూ భారీగా పెగుతున్న క్రమంలో వారికి అవసరమైన, అనుకూలించబడిన క్రిప్టో పెట్టుబడి ఉత్పత్తులను తీసుకురావటం తమ లక్ష్యం అని జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు. ఇది క్రిప్టో మార్కెట్లలో ఉండే ఓలటాలిటీని తట్టుకుని ముందుకు సాగేందుకు కూడా వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. భారత ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా తమ జియోటస్ ప్లాట్ ఫారం పనిచేస్తుందని.. దీనిని మరింత శక్తివంతంగా, సురక్షితంగా ముందుకు తీసుకెళుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఫ్యూచర్స్ లాంచ్ ద్వారా దేశంలోని కొన్ని ఎక్స్ఛేంజీలు అందిస్తున్న సౌకర్యం తమ ఇన్వెస్టర్లకు కూడా అందించబడుతుందని అది కూడా సున్నా రేటుకే అన్నారు సుబ్బురాజ్. దీర్ఘకాలిక పెట్టుబడులకు ఇది మంచి మార్గాన్ని ఏర్పరుస్తుందని చెప్పారు సుబ్బురాజ్. 2017లో స్థాపించబడిన జియోటస్ కంపెనీ ప్రస్తుతం స్పాట్, ఎస్ఐపీ, స్టేకింగ్, ఫ్యూచర్స్ వంటి విభిన్న ఉత్పత్తులను క్రిప్టో ఇన్వెస్టర్లకు అందుబాటులో ఉంచినట్లు సుబ్బురాజ్ వెల్లడించారు. ద్వారా దేశంలో సురక్షితమైన క్రిప్టో ఎకో సిస్టమ్ నిర్మించటానికి జియోటస్ నిరంతరం కృషి చేస్తోందని అందుకే లక్షల మంది ఇన్వెస్టర్లకు ప్రథమ ఎంపికగా తమ ఎక్స్ఛేంజీ మారిందని సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ వెల్లడించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 21:**
33/11కేవీ గణపురం సబుస్టేషన్ లో బుద్దారం ఫీడర్ కు కొత్త ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు చేయనున్నట్లు ఏ ఈ వెంకటరమణ తెలిపారు.కావున బుద్దారం, నగరంపల్లి ఫీడర్ పరిదిలోని విద్యుత్ వినియోగ దారులకు నేడు మరియు రేపు(శనివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ కోరారు.

## సాంబ లక్ష్మి కుటుంబానికి బియ్యం వితరణ



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 21:**
గణపురం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలుక పెల్లి సాంబలక్ష్మి కుటుంబానికి గురువారం వారి మేనకోడలు బోట్ల స్వప్న సతీష్ లకు అంబేద్కర్ యువజన సంఘం చొరవతో మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మైనార్టీ నాయకులు ఎండి మౌలా ఎండి బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు

**- అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు వర్గం**

**- రాష్ట్రమంతటికి బ్యాంకు సేవలను విస్తరిస్తాము**

**- ఖాతాదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

**- ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**
వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు గురువారం కోలాహలంగా జరిగాయి. కొద్దిరోజులుగా ఇరువర్గాలు పోటాపోటీగా ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం నగరంలోని ఏవివి కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటు వేయడానికి పెద్ద ఎత్తున బ్యాంకు వాటాదారులు ఆసక్తి చూపారు. బ్యాంకులో మొత్తం 6,368 ఓట్లు ఉండగా అందులో 39.34% అనగా 2442 ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం పోలైన ఓట్లను లెక్కించగా ప్రదీప్ పానెల్ అత్యధిక మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి వాల్య నాయక్ ప్రకటించారు. అనంతరం గెలుపొందిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంకు సేవలను తెలంగాణ రాష్ట్ర మొత్తం విస్తరిస్తామన్నారు. బ్యాంక్ అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని ఓ పార్టీ వ్యక్తిని అయినప్పటికీ అందరు నన్ను ఎన్నుకోవడం సంతోషదాయకం. కొంతమంది వ్యక్తులు కావాలనే నాపై దుష్ప్రచారం చేశారు. అయినా అన్ని పార్టీల నాయకులు కలిసి రావడం సంతోషదాయకమన్నారు. 400 వందల కోట్లతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధిలో ముందుకు సాగుతుంది. మునుమందు బ్యాంకు ఖాతాదారుల నమ్మకాన్ని నిలబెడుతూ సేవలందిస్తామని తెలిపారు. ఎన్నికలకు మట్వాడ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## భర్తను చంపిన కేసులో భార్యకు ఆమె ప్రియునికి యావజ్జీవ కారాగార శిక్ష

**-చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలింపు**





**మహాముత్తారం,ఆగస్టు 21. ప్రజాజ్యోతి:**
భర్తను చంపిన కేసులో భార్యకు ప్రియునికి యావజ్జివా కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు విధించినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రేగులగూడెం గ్రామానికి చెందిన మారుపాక దేవేందర్(32) 21 ఆగస్టు 2020న అనుమానాస్పద మృతి చెందాడు.దానిపై విచారణ చేయవలసిందిగా అప్పటి ఎస్సై సిహెచ్ శ్రీనివాస్ కి ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసే క్రమంలో మృతుడి భార్య అయినా మారుపాక స్వప్న మహా ముత్తారం గ్రామానికి చెందిన లింగమల్ల కళ్యాణ్ ( 26)తో అక్రమ సంబంధం ఏర్పరచుకుంది.తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని అతన్ని అడ్డు తొలగిస్తే సంతోషంగా ఉండొచ్చు అని ఆలోచనతో మారుపాక స్వప్న మరియు ఆమె ప్రియుడైన లింగమల్ల కళ్యాణ్ ఇద్దరు కలిసి తన భర్త మారుపాక దేవేందర్ ని చంపాలని నిశ్చయించుకున్నారు.మద్యం అలవాటు ఉన్న మారుపాక దేవేందర్ ను మద్యంలో విషం కలిపి అతనితో తాగించి చంపాలనే ఉద్దేశంతో ముందస్తు పన్నాగం పన్ని లింగమల్ల కళ్యాణ్ ఒక మద్యం బాటిల్ మరియు విషాన్ని తీసుకొని వచ్చి స్వప్నకి ఇవ్వగా స్వప్న తన భర్త అయినా మారుపాక దేవేందర్ కి అట్టి మద్యం బాటిల్ లో విషాన్ని కలిపి తనతో తాగించి అది తాగడం వలన దేవేందర్ చనిపోగా మద్యం ఎక్కువై చనిపోయినట్లుగా నాటకం అడింది.పోలీసుల విచారణలో పోస్టుమార్టం రిపోర్టులో విష ప్రయోగం వలన దేవేందర్ చనిపోయినట్లుగా నిర్ధారణ అయింది.అట్టి అనుమానాస్పద మృతి కేసును హత్య కేసుగా మార్పు చేసి అప్పటి కాటారం సీఐ హాతిరామ్ నాయక్ పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేసి మారుపాక స్వప్న మరియు లింగమల్ల కళ్యాణ్ లను ముద్దాయిలుగా నిర్ధారించి వారి పైన కోర్ట్ నందు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో భాగంగా పోలీసువారి తరఫున శ్రీనివాస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించగా అట్టి వాదనలతో ఏకీభవించిన డిస్టిక్ సెషన్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు మారుపాక స్వప్న మరియు లింగమల్ల కళ్యాణ్ లకు జీవిత కాల కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు విధించారు. ముద్దాయిలను చర్లపల్లి సెంట్రల్ జైలుకి తరలించారు.ఈసందర్భంగా కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్సై సిహెచ్ శ్రీనివాస్ సిఐ హాతీ రామ్ మరియు సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్రస్తుత కాటారం డిఎస్పి సూర్యనారాయణ కాటారం సిఐ నాగార్జున రావు ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ ని మరియు కోర్టులైజన్ ఆఫీసర్ గా ఉన్న ఏఎస్ఐ జి వెంకన్న కోర్టుపిసి కె రమేష్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే అభినందించారు.

## రంగశాయిపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శంకుస్థాపన

**- రంగశాయిపేట ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు**

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట లో గల మహిళా స్వశక్తి భవన్ ఆవరణలో బల్దియా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 1 కోటి 42 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే ఇక్కడ ఉన్నటువంటి హాస్పిటల్ కు సొంత భవనం లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న దానిని కార్పొరేటర్ మా దృష్టికి తీసుకు రాగానే సొంత భవన నిర్మాణం కోసం ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు చేశామని అన్నారు. అంతేకాకుండా ఈ రంగసాయిపేటలో పురాతనమైన శ్రీ రంగనాయక స్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారిచే చర్చించి నిధులను మంజూరు చేసి దేవాలయాన్ని పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. గౌడ కులస్తులకు సంబంధించిన ఎల్లమ్మ దేవాలయానికి, గ్రామానికి సంబంధించిన పోచమ్మ దేవాలయానికి కూడా దేవాదాయ శాఖ నుండి నిధులను మంజూరు చేస్తానని కొండా సురేఖ హామీ ఇచ్చినారు. డివిజన్లోని మిగతా అభివృద్ధి విషయంలో అవసరమైన నిధులను కూడా కేటాయిస్తామని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మంత్రి కొండ సురేఖ సహకారంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఈ రంగసాయిపేటలో కూడా అభివృద్ధికి అవసరమైన నిధులను కార్పొరేషన్ పరంగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మా డివిజన్లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నూతన భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరి చేసి, మా ప్రాంత సమస్యలను పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రికి మరియు డివిజన్లోని సిసి రోడ్లు, డ్రైనేజీల కొరకు కార్పొరేషన్ పరంగా నిధులను మంజూరు చేస్తున్న నగర మేయర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 41 డివిజన్ కార్పొరేటర్ పోసాల పద్మ స్వామి, చింతాకుల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, స్థానిక నాయకులు మంతెన సునీత, ఏలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, ఇటికాల అశోక్, బొలుగొద్దు అనిల్, జింక రమేష్, పాలకుర్తి సుమన్, సోమ అనిల్, మజ్జిగ తిరుమల్, ఆవునూరి కుమారస్వామి, విలాసాగరం శ్రీనివాస్, వనం వేణు, మునుకుంట్ల చంద్రమౌళి, శంకేసి అనిల్, గౌడ సాంబయ్య, బత్తిని భద్రయ్య, పోశాల మల్లికార్జున్, పాకాల మనోహర్, కంచ మల్లయ్య, బండ్ల ప్రవీణ్, ఏలుగు అశోక్, ఆవునురి రవి, ఉప్పునూతల శివ, జింక కుమార్, విలాసాగరం సంధ్య, బొల్లికొండ విజయలక్ష్మి, మునుకుంట్ల విజయ, కందగట్ల హరిత, కానుగంటి పద్మ, అంబటి రమ, చిట్ల హేమలత, వనం లావణ్య, అరుణ, బక్కి కల్పన గార్లతోపాటు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, కార్పొరేషన్ ఈఈ, డి ఈ, ఏ ఈ, మెప్మా టిఎంసి రమేష్, సి ఓ ప్రవీణ్, సామాజికవేత్త మండల పరశురాములు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, యూ పి హెచ్ సి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది లతోపాటు శ్రీ రంగనాయక దేవాలయ ప్రతినిధులు, ఎల్లమ్మ దేవాలయ ప్రతినిధులు, పోచమ్మ దేవాలయ ప్రతినిధులతో పాటు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి పనుల జాతర కార్యక్రమం

**- ఎంపీడీవో యం. శ్రీనివాసరావు**

**మహాముత్తారం,ఆగస్టు 21. ప్రజాజ్యోతి:**
మండలంలో అన్ని గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నుంచి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో యం. శ్రీనివాసరావు గురువారం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సభలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి,ఎంపీడీవో ఏపీవో ఏపిఎం గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## తెలంగాణ సమాజంపై మార్వాడీల కత్తి

**-ఓయు జెఏసి బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు..**




**హుజురాబాద్, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :**
తెలంగాణ సమాజం పై మార్వాడీలు కత్తి పెట్టారని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని మండిపడ్డారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబలిస్తున్నారని దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యతలేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారుల వ్యాపారాలు క్షీణించడానికి కారకులవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాంతం మన వ్యాపారం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, వేము నూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, నందా చారి, బిక్షపతి ,పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు 21:**
భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాలలో ఘనంగా దివ్యాంగురాలి వివాహము

**గీసుగొండ, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**
నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ శివ నగర్ ప్రాంతం ఏసి రెడ్డి నగర్ కు చెందిన దివ్యాంగురాలైన జగ్గ ట్వింకిల్ వివాహము వోర్దేపల్లి శ్రీనివాస్ తో గీసుగొండ మండలం కొమ్మల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగురాలైన ట్వింకిల్ ను పెళ్లి చేసుకోవడానికి ముందుకొచ్చిన శ్రీనివాస్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ మధ్యకాలంలో దివ్యాంగులను పెళ్లిళ్లు చేసుకోవడానికి ఎవరు ముందుకు రావడంలేదని దీనివల్ల చాలామంది దివ్యాంగులకు పెళ్లిళ్లు కాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ జంటను ఆదర్శంగా తీసుకొని ఇదేవిధంగా సమాజంలో దివ్యాంగులను పెళ్లిళ్లు చేసుకోవడానికి మంచి మనసుతో సాధారణ వ్యక్తులు ముందుకొచ్చి వివాహాలు




చేసుకుని దివ్యాంగులకు మంచి జీవితాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఫోరం ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, మహిళ నాయకురాలు వేల్పుగొండ రేణుక, ఈ రమా, సుగుణ, లక్ష్మి, సిలివేరు సురేష్, అబ్బోజు జగదీష్, జావీద్, సూరజ్, బట్టు కిషన్, మాదాసి సురేష్, కోడేటి ప్రకాష్, గొర్రె గిరి మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవిది చెరగని ముద్ర

**- మరిన్ని సినిమాలు తీసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి**
**-రాబోయే రోజుల్లో మరింత మంచి పేరు వస్తుంది-చిరంజీవి నాకు అత్యంత ఆప్తుడు**
**-ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉంది**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**
**-వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న మెగా అభిమానుల ర్యాలీని ప్రారంభించిన వెలిచాల**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి):**
సుదీర్ఘ కాలం పాటు వెండితెరపై విలక్షణమైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవి చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవి మరిన్ని మంచి సినిమాలు తీస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. మెగాస్టార్ కు మరింత మంచి పేరు వస్తుందని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాదులో జరిగే వేడుకలకు కరీంనగర్ జిల్లా నుంచి చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్ ఆధ్వర్యంలో 400 మంది మెగా అభిమానులు తరలి వెళ్లారు. హైదరాబాద్ తరలి వెళ్లే వాహనాల ర్యాలీని కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో దేవక్కపల్లిలో వెలిచాల రాజేందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ తనకు చిరంజీవి అంటే ప్రత్యేక అభిమానం అని పేర్కొన్నారు. ఆయనతో ప్రత్యేక ఆత్మీయత అనుబంధం ఉందన్నారు. మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు అని, గతంలో తమ ఇంట్లో కరీంనగర్లో ఐదు రోజులపాటు ఉన్నారని గుర్తు చేశారు. చిరంజీవితో అనుబంధం ఉండడం అదృష్టం అన్నారు. చిరంజీవి విలక్షణమైన నటనతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం




సంపాదించు కున్నారని తెలిపారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని మెగా అభిమానులు.. చిరంజీవి యువత ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. యువత చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో వందలాది మంది చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు తరలి వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వేల్పుల వెంకటేష్ ను రాజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి రాష్ట్ర యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, ఆకుల నరసన్న, ఆకుల ఉదయ్ బట్టు వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలకు అన్ని హక్కులు కల్పిస్తాం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**
బంజారాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని హక్కులు కల్పిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బంజారాలు కీలక పాత్ర పోషించారని, కానీ గత ప్రభుత్వాల కాలంలో వారి హక్కులను కాలరాసారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 9.8 కోట్ల బంజారాలు ఉన్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన రక్షణతో పాటు అన్ని హక్కులు కల్పిస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా తీజ్ వేడుకలు ఘనంగా జరిగాయని అభినందించారు.తర్వాత గిరిజన సోదరులకు కాశాయం తలపాగలు కట్టడం, మొలకల బుట్టల ఊరేగింపు, తీర్థప్రసాదాల పంపిణీతో కార్యక్రమం ముగిసింది. చివరగా గిద్ద చెరువులో మొలకల బుట్టలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్యతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజనులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.